అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు



కల్యాణలక్ష్మి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

● ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

ఎర్రగడ్డ, జూన్ 20 (ఆంధ్రజ్యోతి): అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తానని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అన్నారు. గురువారం ఎర్రగడ్డ డివిజన్ సుల్తాన్‌నగర్‌లో 24 మందికి కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు డి.సంజీవ, నాయకులు మహ్మద్ అజీజ్, జావెద్, అజీమ్, సయ్యద్ రసూల్, పోతురాజు నర్సింగరావు, బాలకృష్ణ, తరుణ్, బాలు, నర్సింగ్, యాదగిరి, కళ్యాణి, శ్రీలేఖ, సుజాత, యాదమ్మ, సైదమ్మ, సరిత, స్రవంతి పాల్గొన్నారు.

సామాన్యులను ఇబ్బంది పెడితే సహించేది లేదు

● ఎమ్మెల్యే దానం నాగేందర్



దానం నాగేందర్‌ను కలిసిన దుర్గాభవానీనగర్ ఫేజ్-1 బస్తీ నాయకులు

బంజారాహిల్స్, జూలై 20 (ఆంధ్రజ్యోతి): ఇల్లు కట్టుకుంటున్న.. ఇతర వ్యాపారాలు చేసుకుంటున్న సామాన్యులను ఇబ్బంది పెడితే సహించేది లేదని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ హెచ్చరించారు. బంజారాహిల్స్ క్యాంపు కార్యాలయంలో గురువారం దుర్గాభవానీనగర్ ఫేజ్-1కు చెందిన వారు ఎమ్మెల్యేను కలిసి పలు సమస్యలను నివేదించారు. బస్తీలో కొందరి దౌర్జన్యం పెరిగిపోతుందని ఆరోపించారు. అలాగే, కమ్యూనిటీహాల్ నిర్మించాలని కోరారు. అనంతరం దానం మాట్లాడుతూ ఎవరైనా డబ్బుల కోసం వేధిస్తే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఇలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. త్వరలోనే బస్తీలో పర్యటించి స్థానికంగా నెలకొన్న సమస్యలను పరిష్కరించడంతోపాటు కమ్యూనిటీ హాల్ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బస్తీ అధ్యక్షుడు వేముల జగన్, ప్రధాన కార్యదర్శి ఓర్సు శ్రీను, ఇరగదిండ్ల కుమార్, వరికుప్పల కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

నులి పురుగుల నివారణ మందుల పంపిణీ



స్వరాజ్‌నగర్ ఆస్పత్రిలో నులి పురుగుల నివారణ మందులు వేస్తున్న కార్పొరేటర్ బాబాఫసీయుద్దీన్



ఫిలింనగర్ పాఠశాలలో నులి పురుగుల నివారణ మందులు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్



బంజారాహిల్స్ రోడ్డు నంబర్.14 డీఏవీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులకు మందులు వేస్తున్న కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి

బంజారాహిల్స్/బోరబండ/బేగంపేట/యూసుఫ్‌గూడ/ఖైరతాబాద్/వెంగళరావునగర్, జూన్ 20 (ఆంధ్రజ్యోతి): జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం పలుచోట్ల పిల్లలకు నులి పురుగుల నివారణ మందులను పంపిణీ చేశారు. స్వరాజ్‌నగర్ ఆస్పత్రిలో కార్పొరేటర్ బాబాఫసీయుద్దీన్ పిల్లలకు మందులు వేశారు. వైద్యాధికారులు సుభాన్, అమ్జద్అలీ పాల్గొన్నారు. బేగంపేటలోని బండిమెట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు కార్పొరేటర్ టి.మహేశ్వరి, సోమాజిగూడలోని రాజ్‌భవన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులతోపాటు ఖైరతాబాద్ నిశుల్క్ ప్రభాత్ ఎయిడెడ్ పాఠశాల విద్యార్థులకు కార్పొరేటర్ పి.విజయారెడ్డి, రెహ్మత్‌నగర్ బస్తీ దవాఖానాలో అంగన్‌వాడీ చిన్నారులకు కార్పొరేటర్ సీఎన్‌రెడ్డి నులి పురుగుల నివారణ మందులను పంపిణీ చేశారు.



జవహర్‌నగర్‌లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మందులు వేస్తున్న ఎస్పీహెచ్ఓ డాక్టర్ అనురాధ, స్థానిక కార్పొరేటర్ దేదీప్య తదితరులు



విద్యార్థులకు నులి పురుగుల నివారణ మందులు వేస్తున్న కార్పొరేటర్ టి.మహేశ్వరి



రాజ్‌భవన్ పాఠశాలలో మాట్లాడుతున్న కార్పొరేటర్ పి. విజయారెడ్డి

ఉచిత యోగా శిబిరం



ఉచిత యోగా శిబిరంలో ఔత్సాహికులు

హైదరాబాద్ సిటీ, జూన్ 20 (ఆంధ్రజ్యోతి): నిర్మల్ సాధన జ్యోతిమందిర్ యోగా సాధన కేంద్రం ఆధ్వర్యంలో "యోగా సింపుల్ అండ్ ఎఫెక్టివ్" పేరుతో ఉచిత యోగా శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మూసాపేట ఆంజనేయనగర్‌లోని సీతారామ కల్యాణమందిరంలో ఈ నెల 20 నుంచి 23 వరకు నాలుగు రోజులపాటు యోగా ఉచిత శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ఉదయం 5.30 గంటల నుంచి 7 గంటల వరకు నిర్వహించే ఈ కార్యక్రమంలో పాల్గొనాలనుకునే వారు 9949508780లో సంప్రదించాలని కోరారు.



ఈద్‌మిలాద్ కార్యక్రమంలో వివిధ పార్టీల నేతలు

సనత్‌నగర్‌లో ఘనంగా ఈద్ మిలాద్

సనత్‌నగర్, జూన్ 20(ఆంధ్రజ్యోతి): సనత్‌నగర్ డీఎస్ఎం కాలనీలో గురువారం ఈద్ మిలాద్ నిర్వహించారు. సికిందర్ బాబా ఆధ్వర్యంలో జామా మసీద్ జాఫ్రీ సమీపంలో నిర్వహించిన వేడుకలకు బీజేపీ నాయకులు వెల్లాల రామ్మోహన్, ఎంఐఎం నాయకుడు మహ్మద్ షౌకత్, జామా మసీద్ జాఫ్రీ అధ్యక్షుడు సయ్యద్ సుమానుద్దీన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా పండుగలను జరుపుకోవడం నగర సాంప్రదాయమన్నారు. సర్వమతాల సారం శాంతినే కోరుకుంటుందన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు మీర్జా సమీర్‌బేగ్, కాంగ్రెస్ నాయకులు మహ్మద్ హమీద్, మహ్మద్ షకూర్, మహ్మద్ జహీర్‌పాషా, ఇసాక్ సాహెబ్, నవాజ్, సల్మాన్, తాజుద్దీన్ పాల్గొన్నారు.

చోరీ సొత్తు పంపకాల్లో వివాదం.. యువకుడి హత్య కేసు దర్యాప్తు

● పోలీసుల అదుపులో నలుగురు నిందితులు

హైదరాబాద్ సిటీ, జూన్ 20 (ఆంధ్రజ్యోతి): చోరీ సొత్తు పంపకాల్లో ఏర్పడిన వివాదం వల్ల సనత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన హత్య కేసు దర్యాప్తులో భాగంగా సనత్‌నగర్ పోలీసులు నలుగురు యువకులను అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. నేతాజీనగర్‌కు చెందిన అజహర్(22) పలు చోరీ కేసుల్లో నిందితుడిగా ఉన్నాడు. ఇతడి సహచరుడు మహ్మద్ ఆసిఫ్‌తో చోరీ డబ్బు పంపకం సందర్భంగా వివాదం తలెత్తింది. ఈ విషయంలో ఇద్దరి మధ్య ఘర్షణ జరిగింది. ఈ సమయంలో ఆసిఫ్‌తోపాటు అతడి స్నేహితులు అజహర్‌పై దాడి చేశారు. కత్తులతో పొడిచి, రాళ్లతో తలపై మోది దారుణంగా హతమార్చారు. కేసు నమోదు చేసుకున్న సనత్‌నగర్ పోలీసులు దర్యాప్తులో భాగంగా హత్యకు సహకరించిన నిందితులను గుర్తించారు. నలుగురు పోలీసుల అదుపులో ఉండగా మరో నిందితుడు పరారీలో ఉన్నట్లు తెలిసింది.

తలసాని శంకర్‌యాదవ్‌కు ప్రముఖుల నివాళి



శంకర్‌యాదవ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కేటీఆర్, హరీశ్‌రావు, మల్లారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు



శంకర్‌యాదవ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ తదితరులు

రెజిమెంటల్‌బజార్, జూన్ 20 (ఆంధ్రజ్యోతి): మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సోదరుడు, మోండా మార్కెట్ అధ్యక్షులు శంకర్‌యాదవ్ దశదిన కర్మకు పలువురు ప్రముఖులు హాజరై నివాళ్లు అర్పించారు. గురువారం సికింద్రాబాద్ ఎస్‌వీఐటీ అడిటోరియంలో శంకర్‌యాదవ్ దశదిన కర్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్‌లు బీర్ల ఐలయ్య, లక్ష్మణ్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు హరీశ్ రావు, మహమూద్ అలీ, మల్లారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, గంగుల కమలాకర్, కొప్పుల ఈశ్వర్, సబితా ఇంద్రారెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, జోగు రామన్న, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, ఏలూరు ఎంపీ పుట్టా మహేష్‌కుమార్ యాదవ్, వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, మర్రి రాజశేఖర్‌రెడ్డి, కాలేరు వెంకటేష్, సుధీర్‌రెడ్డి, ప్రకాష్‌గౌడ్, మాగంటి గోపీనాథ్, బండారి లక్ష్మారెడ్డి, కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీలు నవీన్‌రావు, బల్మూరి వెంకట్, సురభివాణిదేవి, మధుసూదనాచారి, ఎగ్గె మల్లేశం, బండ ప్రకాశ్‌ముదిరాజ్, కాంగ్రెస్ నాయకులు మైనంపల్లి హన్మంతరావు, మాజీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, కార్పొరేటర్‌లు, ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు బోయిన్‌పల్లి, మోండా మార్కెట్‌లకు చెందిన వర్తకులు, హమాలీ కార్మికులు తదితరులు శంకర్ యాదవ్ చిత్రపటానికి నివాళులు అర్పించారు.

9న బల్కంపేట ఎల్లమ్మ కల్యాణం

● అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి

● డీసీపీ విజయ్‌కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న డీసీపీ విజయ్ కుమార్

అమీర్‌పేట, జూన్ 20 (ఆంధ్రజ్యోతి): జూలై 9న జరగనున్న బల్కంపేట ఎల్లమ్మ కల్యాణం విజయవంతానికి అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని వెస్ట్‌జోన్ డీసీపీ విజయ్ కుమార్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక ఆలయ ఆవరణలో ఎస్ఆర్‌నగర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనాథరెడ్డి వివిధ శాఖలతో ఏర్పాటు చేయించిన సమావేశానికి విచ్చేసిన డీసీపీ పలు సలహాలు, సూచనలు చేశారు. భక్తులకు తగిన ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ముఖ్యంగా ఎండ వేడిమి అధికంగా ఉన్నందున వాటర్ వర్క్స్ అధికారులు మంచినీటి సమస్య తలెత్తకుండా చలివేంద్రాలు, వాటర్ బాటిల్స్ ప్యాకెట్లను ఆలయం చుట్టు ఉన్న అన్ని విధుల్లో అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులను కోరారు. విద్యుత్ అంతరాయం తలెత్తకుండా ట్రాన్స్‌కో అధికారులు, ఎప్పటికప్పుడు పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా జీహెచ్ఎంసీ అధికారులు, రోడ్లు భవనాల శాఖ బారీకేడ్లు,ఆలయానికి వచ్చే భక్తులు అస్వస్థకులోనైతే వైద్య ఆరోగ్య శాఖ శిబిరాలను ఏర్పాటు చేసి సకాలంలో వైద్యం అందించాలన్నారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా, ట్రాఫిక్ పోలీసులు ముందస్తు ప్రణాళికలు రూపొందించుకుని వాహనాల మళ్లింపు చేపట్టాలన్నారు. శాంతి భద్రతల విషయంలో పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉంటుందన్నారు. కల్యాణం జరిగి ఆలయం ముందు, చుట్టుపక్కల ఐ రెజుల్యూషన్ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి వీటిని ఎస్ఆర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఉన్న కమాండ్ కంట్రోల్ రూమ్ కు అనుసంధానించి ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతుందాన్నారు జూలై 8న ఎదుర్కోళ్లు, 9న కల్యాణం, 10 రథోత్సవం ఉన్న దృష్ట్యా భారీగా పోలీసు బలగాలను అందుబాటులో ఉంచుతామన్నారు


ఏలాంటి సమస్య తలెత్తిన ఆలయం వద్ద ఏర్పాటు చేసే పోలీస్ ఔట్ పోస్ట్ సిబ్బందికి సమాచారం ఇవ్వాలన్నారు. సమావేశంలో ఈవో అంజనీదేవి, ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ రంగారావు, ఏసీపీ వెంకటరమణ, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

మత్తులో ఉన్న ఇద్దరు యువకుల అరెస్ట్

వారి నుంచి సిరంజీలు, మత్తు పదార్థాలు స్వాధీనం

బంజారాహిల్స్, జూన్ 20 (ఆంధ్రజ్యోతి): మత్తుకు అలవాటు పడ్డారు...ఉన్న ఊర్లో పనిచేస్తే వచ్చే డబ్బు సరిపోక నగరానికి వలసొచ్చారు. ఉద్యోగం చేజారిపోయింది. దీంతో ఇద్దరు నాలుగు రోజులుగా కేబీఆర్ పార్క్ వాక్ వేలో ఉన్న బండరాయి కింద తలదాచుకుని మత్తు తీసుకుంటూ ఇంటర్ సెప్టర్ పూట్ పోలీసులకు దొరికారు. వారి నుంచి మత్తు పదార్థాలు, సిరంజీలను స్వాధీనం చేసుకున్నారు. త్రిపురకు చెందిన బుబా కొసింగ్(23), మణిపూర్‌కు చెందిన వికాస్(25) మత్తుకు బానిసయ్యారు. ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టేకడానికి నగరానికి వలస వచ్చి ఫిలింనగర్‌లో ఓ కంపెనీలో సెక్యూరిటీ గార్డ్‌లుగా చేరారు. అలవాట్ల కారణంగా యాజమాన్యం వారిని వారం క్రితం తొలగించింది. దీంతో ఇద్దరు జూబ్లీహిల్స్ రోడ్ 45 వైపు పార్క్ బండ కింద నాలుగు రోజులుగా తలదాచుకున్నారు. అన్నపానీయాలు లేకుండా అక్కడే పడుకుంటున్నారు. గురువారం సాయంత్రం పుట్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్న కానిస్టేబుల్ శ్రీనాథ్, దినేష్ వీరిని గమనించారు. మత్తులో ఉండి, నడవడానికి వీలు లేకుండా ఉన్నారు. అక్కడ వెతకగా కొని ఇంజెక్షన్లు, సిరంజీలు, తెల్లటి పొడి, కొన్ని మత్తు మాత్రలు కనిపించాయి. చేతులపై ఇంజెక్షన్‌లు తీసుకున్నట్టు ఆనవాలు దొరికాయి. దీంతో వారిని బంజారాహిల్స్ శాంతి భద్రతల పోలీసులకు అప్పగించారు. కాగా మత్తు కలిగించే మాత్రలను ఆన్ లైన్‌లో కొనుగోలు చేసినట్టు తేలింది. అంతేకాకుండా ఓ వ్యక్తి కూడా రోజూ వచ్చి సిరంజి,

నిబంధనలు పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చు



తాను రాసిన ది గ్రేట్ ఇండియన్ రోడ్ ట్రాఫిక్ చావోస్ టు ఈక్విలిబ్రియం పుస్తకాన్ని ప్రదర్శిస్తున్న ప్రొఫెసర్ కేవీకే రెడ్డి

పంజాగుట్ట, జూన్ 20 (ఆంధ్రజ్యోతి): రహదారి నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చని కేపీహెచ్‌బీ కాలనీకి చెందిన రిటైర్డ్ అసోసియేట్ ప్రొఫెసర్ కొర్రపాటి వెంకటకొండారెడ్డి(కేవీకే రెడ్డి)అన్నారు. గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. దేశవ్యాప్తంగా పర్యటించి రోడ్డు ట్రాఫిక్ మీద తన అనుభవాలు, స్వయంగా చూసిన వివిధ అంశాలు, సంఘటనల ఆధారంగా పలు వివరాలు, సూచనలతో ది గ్రేట్ ఇండియన్ రోడ్ ట్రాఫిక్ చావోస్ టు ఈక్విలిబ్రియం పుస్తకాన్ని రాశానని తెలిపారు.



సోమాజిగూడలోని రాజ్‌భవన్‌లో పశ్చిమబెంగాల్ ఆవిర్భావ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు

విద్యార్థుల బస్ రూట్లలో ఆర్టీసీ స్పెషల్ డ్రైవ్

హైదరాబాద్ సిటీ, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు పెద్ద సంఖ్యలో ప్రయాణాలు చేసే బస్ రూట్లలో ఆర్టీసీ అధికారులు స్పెషల్ డ్రైవ్ చేపడుతున్నారు. విద్యాసంస్థల ప్రారంభం నేపథ్యంలో పీక్ సమయాల్లో ఉదయం, సాయంత్రం మహిళా ప్రయాణికుల రద్దీ మరింత పెరిగింది. ఈ నేపథ్యంలో ఫుట్‌బోర్డు ప్రయాణాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు బస్సు రన్నింగ్‌లో ఉన్నప్పుడు ఎవరూ ఎక్కకుండా చర్యలు చేపడుతున్నారు. బోయిన్‌పల్లి-బాలానగర్-గండి మైసమ్మరూట్/ సికింద్రాబాద్-ఉప్పల్-ఘట్‌కేసర్ రూట్లలో ఆర్టీసీ అధికారులు స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. బస్సుల్లో రోజువారీ ప్రయాణాలు సాగించే విద్యార్థులు అధికారుల సూచనలు పాటించడంతో పాటు జాగ్రత్తగా ప్రయాణాలు చేయాలని సికింద్రాబాద్ రీజనల్ మేనేజర్ ఖుస్రో షా ఖాన్ తెలిపారు.



కర్నూల్ ఎంపీ నాగరాజును సన్మానిస్తున్న టీడీపీ నాయకులు

టీడీపీ బలోపేతానికి కృషి చేయాలి

పంజాగుట్ట, జూన్ 20 (ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా కృషి చేయాలని టీడీపీ కర్నూల్ ఎంపీ బస్తిపాటి నాగరాజు పిలుపునిచ్చారు. గురువారం వెంగళరావునగర్ డివిజన్ మధురానగర్ కాలనీలో ఎంపీని టీడీపీ నాయకులు, కార్యకర్తలు సన్మానించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ ఎంపీటీసీ నుంచి ఎంపీగా ఎన్నికయ్యానంటే పార్టీ అధినేత, ఏపీ సీఎం నారా చంద్రబాబు కారణమని అన్నారు. కార్యక్రమంలో సికింద్రాబాద్ పార్లమెంట్ తెలుగు మహిళ అధ్యక్షురాలు విజయశ్రీ, టీడీపీ సీనియర్ నాయకులు గాలి రాజాచౌదరి, మాధవనాయుడు, డివిజన్ అధ్యక్షుడు మల్లికార్జున నాయుడు, కాకతీయ స్కూల్స్ ఛైర్మన్ రమణ, దొడ్డపునేని సతీష్, కరీముల్లా, భార్గవ్, శేఖర్, ప్రశాంత్, కోమటి శ్రీను, రవి ముదిరాజ్, నందు, ప్రతాప్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



దివ్యాంగుల శాఖ డైరెక్టర్ శైలజకు వినతిపత్రం ఇస్తున్న బీఎంఈయూ నాయకులు

దివ్యాంగులకు ప్రమోషన్‌లు ఇవ్వండి

బోరబండ/ఎర్రగడ్డ, జూన్ 20 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ పరిధిలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో 15 సంవత్సరాలుగా పనిచేస్తున్న దివ్యాంగులకు ఐదుశాతం రిజర్వేషన్ అమలు చేసి ప్రమోషన్‌లు ఇవ్వాలని బీఎంఈయూ అధ్యక్షుడు జాల నరేందర్, ప్రధాన కార్యదర్శి శ్రావణ్ కోరారు. గురువారం దివ్యాంగుల శాఖ డైరెక్టర్, కమిషనర్ బి.శైలజకు సంఘం ప్రతినిధులు వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు శంకర్, ప్రధాన కార్యదర్శి అష్రఫ్, ప్రతినిధులు ఫాతిమా, సుక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

మద్యం, డ్రగ్స్, పోర్న్ వీడియోలను నియంత్రించాలి

హైదరాబాద్ సిటీ, జూన్ 20 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో మద్యం, డ్రగ్స్, పోర్న్ వీడియోలను ప్రభుత్వం తక్షణం నియంత్రించాలని, బెల్టుషాపులను మూసివేయాలని ఐద్వా హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఎ.పద్మ, కె.నాగలక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. హైదరాబాద్‌తో పాటు ఇతర ప్రాంతాల్లో గంజాయి, మద్యం మత్తులో మహిళలపై లైంగికదాడులు, హత్యలు జరుగుతున్నాయని, వీటిని అరికట్టాలని డిమాండ్ చేశారు. సికింద్రాబాద్‌లోని తుకారాంగేట్‌లో నివసించే రోజా అనే మహిళను భర్త లక్ష్మణ్ తాగిన మైకంలో హతమార్చడం, మియాపూర్‌లో తండ్రి కూతురుపై లైంగికదాడికి యత్నించి హత్య చేయడం, కరీంనగర్‌లో ఆరేళ్ల బాలికపై లైంగికదాడి చేసి చంపడం ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. భూపాలపల్లిలో మహిళా కానిస్టేబుల్‌పై ఎస్సై అత్యాచార సంఘటనను తీవ్రంగా ఖండించారు. తుకారంగేట్ ఘటనలో నిరుపేదలైన రోజా పిల్లలను ప్రభుత్వం ఆదుకొని వారి చదువుకు సాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

15న చలో సచివాలయం

పంజాగుట్ట, జూన్ 20 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో సమగ్ర కులగణన, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై సీఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన వైఖరిని ప్రకటించకపోతే జూలై 15న సచివాలయాన్ని ముట్టడిస్తామని బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు రాజారాం యాదవ్ హెచ్చరించారు. గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బీసీ కుల సంఘాలు, బీసీ సంఘాల నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా, కామారెడ్డి డిక్లరేషన్‌లో ప్రకటించిన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఓటరు లిస్ట్ ఆధారంగా రిజర్వేషన్లను నిర్ణయిస్తామని చెప్పడం బీసీలను మభ్యపెట్టడమేనని ఆరోపించారు. సమావేశంలో ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కరుణాకర్ ముదిరాజ్, వివిధ సంఘాల నాయకులు బత్తుల సిద్దేశ్వర్, దత్తాత్రేయ, శారదాగౌడ్, ఎల్.గోవర్ధన్, రాజుముదిరాజ్, నిమ్మల వీరన్న, మహేష్‌గౌడ్, లింగం శాలివాహన పాల్గొన్నారు.

విద్యారంగంపై సమగ్ర సమీక్ష నిర్వహించాలి

పంజాగుట్ట, జూన్ 20 (ఆంధ్రజ్యోతి): విద్యారంగంపై సీఎం రేవంత్‌రెడ్డి సమగ్ర సమీక్ష నిర్వహించి గాడిలో పెట్టాలని షాద్‌నగర్ సమీపంలోని ఇందిరానగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొమ్ము ఉదయ్ కుమార్ కోరారు. గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. తమ బాధలు చెప్పుకునేందుకు రేవంత్‌రెడ్డి అపాయింట్‌మెంట్ ఇవ్వాలని, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.


శ్రీగణేష్‌కు పెన్ను బహూకరిస్తున్న కాంగ్రెస్ నాయకుడు మర్రి అమరేందర్‌రెడ్డి

శ్రీగణేష్ ప్రమాణ స్వీకారానికి తరలిన కాంగ్రెస్ శ్రేణులు

సికింద్రాబాద్, జూన్ 20(ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ప్రమాణ స్వీకారానికి నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. గురువారం ఉదయం 11గంటల సమయంలో శ్రీగణేష్‌తో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ప్రమాణం చేయనున్నారన్న సమాచారం అందడంతో కంటోన్మెంట్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు శ్రీగణేష్ కార్యాలయానికి పెద్ద ఎత్తున చేరుకున్నారు. అక్కడి నుంచి శ్రీగణేష్‌తో కలిసి స్పీకర్ చాంబర్‌కు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్, బోయినపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ ముప్పిడి గోపాల్, రాగిరు ఆనంద్‌కుమార్‌గౌడ్, ఖదీరవన్ రాజగోపాల్, ముప్పిడి మధుకర్, సంతోష్‌యాదవ్, తేజ్‌పాల్, సదానంద్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రులకు ఘన స్వాగతం


కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌కి పుష్పగుచ్ఛం అందజేస్తున్న మేకల సారంగపాణి

బౌద్ధనగర్, జూన్ 20 (ఆంధ్రజ్యోతి): కేంద్ర మంత్రులుగా ప్రమాణస్వీకారం చేసిన తర్వాత తొలిసారిగా నగరానికి వచ్చిన గంగాపురం కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లకు సికింద్రాబాద్ నియోజకవర్గ బీజేపీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. మహంకాళి సికింద్రాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, రవిప్రసాద్‌గౌడ్, కందాడి నాగేశ్వరరెడ్డి, పోచయ్యయాదవ్, సాయిదత్తు, నేతి సత్యనారాయణ, పంపర యాదగిరి తదితరులు కేంద్ర మంత్రులు జి.కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లకు పుష్పగుచ్ఛాలందజేసి ఘనంగా స్వాగతం పలికారు.

'మద్యం, డ్రగ్స్, పోర్న్ వీడియోలను నియంత్రించాలి'

హైదరాబాద్ సిటీ, జూన్ 20 (ఆంధ్రజ్యోతి: రాష్ట్రంలో మద్యం, డ్రగ్స్, పోర్న్ వీడియోలను ప్రభుత్వం తక్షణం నియంత్రించాలని, బెల్టు షాపులను మూసివేయాలని ఐద్వా హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఏ.పద్మ, కె.నాగలక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. హైదరాబాద్‌తో పాటు ఇతర ప్రాంతాల్లో గంజాయి, మద్యం మత్తులో మహిళలపై లైంగికదాడులు, హత్యలు తీవ్రంగా పెరుగుతున్నాయని, వీటిని అరికట్టాలని డిమాండ్ చేశారు. సికింద్రాబాద్‌లోని తుకారాంగేట్‌లో నివసించే రోజా అనే మహిళను భర్త లక్ష్మణ్ తాగిన మైకంలో హతమార్చడం, మియాపూర్‌లో తండ్రియే కన్నకూతురుపై లైంగికదాడికి యత్నించి హత్య చేయడం, కరీంనగర్‌లో ఆరేళ్ల బాలికపై లైంగికదాడి చేసి చంపడం ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. భూపాలపల్లిలో మహిళా కానిస్టేబుల్‌పై ఎస్సై అత్యాచార సంఘటనను తీవ్రంగా ఖండించారు. తుకారంగేట్ ఘటనలో నిరుపేదలైన రోజా పిల్లలను ప్రభుత్వం ఆదుకొని వారి చదువుకు సాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి: ఇన్‌స్పెక్టర్ అనుదీప్

బౌద్ధనగర్, జూన్ 20(ఆంధ్రజ్యోతి): రౌడీషీటర్ల సత్ప్రవర్తనతో మెలగాలని శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని ఇన్‌స్పెక్టర్ అనుదీప్ హెచ్చరించారు. గురువారం రాత్రి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. నగరంలో ఇటీవల నేరాలు జరుగుతున్న నేపథ్యంలో పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో 20మంది రౌడీషీటర్లతో పాటు 65మంది అనుమానితులు నమోదై ఉన్నారని, ఎటువంటి నేరాలు, క్రిమినల్ చర్యలకు పాల్పడరాదని సూచించారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో శాంతిభద్రతలు అదుపులో ఉన్నాయని, ప్రజలంతా పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఎస్సై బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల సమస్యలను పరిష్కరిస్తా

బౌద్ధనగర్, జూన్ 20(ఆంధ్రజ్యోతి): పారిశుధ్య కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని సీతాఫల్‌మండి కార్పొరేటర్ సామల హేమ అన్నారు. గురువారం నామాలగుండు, మైలార్‌గడ్డలో పారిశుధ్య కార్మికులను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ఎప్పటికప్పుడు చెత్తచెదారాన్ని తొలగించాలని కోరారు.


పొదుపు సంఘాల మహిళలకు రుణాలను అందజేస్తున్న మహేశ్వర్‌రెడ్డి

మహిళలు రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

బోయినపల్లి, జూన్ 20 (ఆంధ్రజ్యోతి): మహిళా సంఘాలకు ప్రభుత్వం బ్యాంకుల ద్వారా అందజేస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి సూచించారు. కంటోన్మెంట్ 1వ వార్డు బాపూజీనగర్‌కు చెందిన లాస్య పొదుపు సంఘం మహిళలకు రూ.10 లక్షల రుణం మంజూరయ్యింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి జక్కుల మహేశ్వర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మహిళలకు మంజూరైన రుణం డబ్బులు అందజేశారు. కార్యక్రమంలో సౌజన్య, కవిత, పద్మ, పావని, స్రవంతి, బండి రాజు, నవీన్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాలకు కేరాఫ్

మైలార్‌గడ్డ చౌరస్తా

- ప్రమాదాల నివారణకు చర్యలు శూన్యం
- భయభ్రాంతులకు గురవుతున్న స్థానికులు, వ్యాపారులు



చిలకలగూడకు కూతవేటు దూరంలో ఉన్న మైలార్‌గడ్డ చౌరస్తా ప్రమాదాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది. నిత్యం ఈ చౌరస్తాలో ప్రమాదాలు జరుగుతుండటంతో, స్థానికులు, వ్యాపారులు బెంబెలెత్తి పోతున్నారు.


మైలార్‌గడ్డ చౌరస్తాలో కరెంట్ స్తంభాన్ని ఢీకొట్టిన కారు (ఫైల్)

బౌద్ధనగర్, జూన్ 20 (ఆంధ్రజ్యోతి): సీతాఫల్ మండి, మెట్టుగూడ పరిధిలో ఉండే మైలార్‌గడ్డ చౌరస్తా వ్యాపార సముదాయాలు, వాహనాదారులు, పాదచారులతో నిత్యం రద్దీగా ఉంటుంది. ఈ రహదారిపై వేలాది వాహనాలు నిత్యం రాకపోకలు సాగిస్తుంటాయి. సికింద్రాబాద్ నుంచి తార్నాక, ఉస్మానియా యూనివర్సిటీ, వారాసిగూడ, విద్యానగర్‌కు ఈ ప్రాంతం నుంచే వాహనదారులు రాకపోకలు సాగిస్తుంటారు. ఈ ప్రాంతానికి కూతవేటు దూరంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు ఉన్నాయి. ఈ చౌరస్తాకు కొద్దిదూరంలో వైన్‌షాపులు, బార్‌లు ఉండటంతో పాటు చిరువ్యాపారులు రోడ్డు పక్కన కూరగాయ బండ్లు పెట్టుకుని వ్యాపారం సాగిస్తున్నారు.

వారంరోజుల క్రితం మైలార్‌గడ్డ చౌరస్తాలో ఓ కారు కరెంట్ స్తంభాన్ని ఢీకొట్టింది. కొద్దిరోజుల క్రితం ఇదే తరహాలో అదే ప్రాంతంలో ఓ కారు కరెంట్ స్తంభంతో పాటు షెట్టర్‌ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదాలు అర్ధరాత్రులు జరగడంతో ప్రాణనష్టం ఎక్కువగా జరగ లేదు. అదే జనసంచారం ఉండే సమయంలో జరిగితే పరిస్థితి ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. మైలార్‌గడ్డ చౌరస్తాలో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోననే భయాందోళనకు గురవుతున్నామని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుళ్ల పద్మారావుగౌడ్ స్పందించి మైలార్‌గడ్డ చౌరస్తాలో ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు, వ్యాపారులు కోరుతున్నారు.

ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు



మైలార్‌గడ్డచౌరస్తాలో వరుస ప్రమాదాలపై ప్రజాప్రతినిధులు, అధికారులు, ట్రాఫిక్ పోలీసులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా వారు పట్టించుకోలేదు. ఇటీవల మైలార్‌గడ్డ చౌరస్తాలో మేము ఉండే ఇంటి పక్కనే వాహనాలు కరెంట్ స్తంభాలను ఢీకొట్టాయి. వరుస ప్రమాదాలు జరుగుతుండటంతో రాత్రుళ్లు నిద్రపట్టడం లేదు. ఇప్పటికైనా ప్రమాదాల నివారణకు అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలి.

\- దేవా, మైలార్‌గడ్డ

స్పీడ్‌బ్రేకర్లు ఏర్పాటు చేయాలి



స్పీడ్‌బ్రేకర్లు ఏర్పాటు చేయడం ద్వారానే మైలార్‌గడ్డలో ప్రమాదాలు నివారించవచ్చు. మద్యం షాపులుండటం వల్ల ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయి. మందుబాబులు వాహనాలను అతివేగంగా నడుపుతున్నారు. ట్రాఫిక్ నియంత్రణకు పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలి.

\- శశిరేఖ, మెట్టుగూడ

తలసాని శంకర్‌యాదవ్‌కు ప్రముఖుల నివాళి


శంకర్‌యాదవ్ చిత్రపటం వద్ద నివాళ్లు అర్పిస్తున్న కేటీఆర్, హరీష్‌రావు, మల్లారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు


శంకర్‌యాదవ్ చిత్రపటం వద్ద నివాళ్లు అర్పిస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ తదితరులు

రెజిమెంటల్‌బజార్, జూన్ 20 (ఆంధ్రజ్యోతి): మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సోదరుడు, మోండా మార్కెట్ అధ్యక్షులు శంకర్‌యాదవ్ దశదిన కర్మకు పలువురు ప్రముఖులు హాజరై నివాళ్లు అర్పించారు. గురువారం సికింద్రాబాద్ ఎస్‌వీఐటీ అడిటోరియంలో శంకర్‌యాదవ్ దశదిన కర్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్‌లు బీర్ల ఐలయ్య, లక్ష్మణ్, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు హరీష్‌రావు, మహమూద్ అలీ, మల్లారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, గంగుల కమలాకర్, కొప్పుల ఈశ్వర్, సబితా ఇంద్రారెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, జోగు రామన్న, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, ఏలూరు ఎంపీ పుట్టా మహేష్‌కుమార్ యాదవ్, వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, మర్రి రాజశేఖర్‌రెడ్డి, కాలేరు వెంకటేష్, సుధీర్‌రెడ్డి, ప్రకాష్‌గౌడ్, మాగంటి గోపీనాథ్, బండారి లక్ష్మారెడ్డి, కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీలు నవీన్‌రావు, బల్మూరి వెంకట్, సురభివాణిదేవి, మధుసూదనాచారి, ఎగ్గె మల్లేశం, బండ ప్రకాశ్‌ముదిరాజ్, కాంగ్రెస్ నాయకులు మైనంపల్లి హన్మంతరావు, మాజీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, కార్పొరేటర్‌లు, ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు బోయిన్‌పల్లి, మోండా మార్కెట్‌లకు చెందిన వర్తకులు, హమాలీ కార్మికులు తదితరులు శంకర్ యాదవ్ చిత్రపటానికి నివాళులు అర్పించారు.

అవగాహన లేక పెన్షన్‌కు దూరం

- 19 ఏళ్ల అనంతరం సైనిక్ పింఛన్
- సైనిక్ వెల్ఫేర్ డైరెక్టర్ కృషితో పెన్షన్‌తోపాటు బకాయిలు మంజూరు


గన్నర్ రమణారెడ్డి భార్య లావణ్య

అల్వాల్, జూన్ 20 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వరంగ సంస్థల్లో పనిచేస్తూ చనిపోతే అందుకునే కుటుంబ పెన్షన్ ఏకంగా పందొమ్మిదేళ్లకు మంజూరైన ఉదంతమిది. సరైన అవగాహన లేని బాధితురాలి పక్షాన ఓ సైనిక్ వెల్ఫేర్ డైరెక్టర్ నిలబడి కుటుంబ పెన్షన్ కోసం పట్టుదలతో పోరాడి ఎట్టకేలకు ఆమెకు విజయం చేకూర్చారు. 2005 నుంచి పోరాడగా ఈ ఏడాది జూన్‌లో బాధితురాలు పెన్షన్‌ను అందుకుంది. వివరాలిలా ఉన్నాయి.

నిజామాబాద్ జిల్లా నవీపేట్ మండలం, కమలాపూర్ గ్రామానికి చెందిన గన్నర్ రమణారెడ్డి 1991లో ఆర్మీ నుంచి పదవీ విరమణ చేశారు. అనంతరం సెంట్రల్ ఎక్సైజ్ విభాగంలో కానిస్టేబుల్‌గా ఉద్యోగం పొంది 2005లో ఆయన అనారోగ్యంతో మరణించారు. అయితే, ఆయన భార్య లావణ్య రమణారెడ్డి అనారోగ్యం బారిన పడటం, సరైన అవగాహన లేకపోవడం, ఇతర సమస్యల కారణంగా కుటుంబ పెన్షన్‌కు సంబంధించిన ఫార్మాలిటీలను సకాలంలో పూర్తి చేయలేకపోయింది. దాంతో కుటుంబ పెన్షన్ మంజూరు కాలేదు. ఈ క్రమంలో కారుణ్య నియామకం ప్రాతిపదికన సెంట్రల్ ఎక్సైజ్ జీఎస్‌టీ విభాగంలో ఆమెకు ఉద్యోగం వచ్చింది. ఆమె కుటుంబ పెన్షన్‌ను పొందడం లేదని తెలుసుకున్న సైనిక్ వెల్ఫేర్ డైరెక్టర్ కల్నల్ రమేశ్ కుమార్ బాధితురాలి పక్షాన నిలబడి నిరంతరం ఫాలోఅప్ చేశారు. దీంతో 2021లో కుటుంబ పెన్షన్ మంజూరయింది. అయితే, లావణ్య పొరపాటున తన సేవింగ్స్ అకౌంట్‌ను అప్పటికే మూసివేశారు. దీంతో బ్యాంకులో పెన్షన్ జమ కాలేదు. దీంతో కల్నల్ మరోసారి ఫాలో అప్ చేసి అదే బ్యాంక్‌లో మరోఖాతాను తెరిపించారు. ఆ ఖాతాలో పెన్షన్ జమ అయ్యేలా 2023లో అధికారులు ఆదేశాలు జారీ చేయడంతో ఆమె కష్టాలు తీరాయని అందరూ భావించారు. ఈ క్రమంలో సదరు బ్యాంకు సెంట్రల్ పెన్షన్ ప్రాసెసింగ్ సెంటర్‌ను మార్చడంతో ఆమె పత్రాలు గల్లంతయ్యాయి. సైనిక సంక్షేమశాఖ అధికారులు సుదీర్ఘ పోరాటం చేసిన తర్వాత ఈ ఏడాది జూన్‌లో ఆమె కుటుంబ పెన్షన్‌ను అందుకున్నారు. పెన్షన్ రూ. 12వేలతోపాటు బకాయిలు రూ. 19 లక్షలు ఆమె ఖాతాకు జమ అయ్యాయి.

ఈ సందర్భంగా లావణ్య మాట్లాడుతూ కల్నల్ రమేష్‌కుమార్ ప్రత్యేక చొరవ కారణంగానే తనకు పెన్షన్ వచ్చిందని కృతజ్ఞతలు తెలిపారు. 19ఏళ్ల పోరాటం తరువాత కుటుంబ పింఛన్ పొందుతున్నానంటే నమ్మలేకపోతున్నానని ఆమె అన్నారు. కల్నల్ రమేష్ కుమార్ మాట్లాడుతూ పెన్షన్‌దారులకు, వారి కుటుంబ సభ్యులకు అవగాహన లేకపోవడం వల్ల తరుచూ ఇలాంటి పరిస్థితులు పలువురికి ఎదురవుతుంటాయన్నారు. ధైర్యంగా పోరాడి వాటిని పరిష్కరించుకోవాలన్నారు.

9న బల్కంపేట ఎల్లమ్మ కల్యాణం

- అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి
- డీసీపీ విజయ్‌కుమార్

అమీర్‌పేట, జూన్ 20 (ఆంధ్రజ్యోతి): జూలై 9న జరగనున్న బల్కంపేట ఎల్లమ్మ కల్యాణమహోత్సవం విజయవంతానికి అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని వెస్ట్‌జోన్ డీసీపీ విజయ్ కుమార్ సూచించారు. గురువారం స్థానిక ఆలయ ఆవరణలో ఎస్‌ఆర్‌నగర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనాథరెడ్డి వివిధ శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరై డీసీపీ పలు సలహాలు, సూచనలు చేశారు. భక్తులకు తగిన ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ముఖ్యంగా ఎండ వేడిమి అధికంగా ఉన్నందున వాటర్ వర్క్స్ అధికారులు మంచినీటి సమస్య తలెత్తకుండా చలివేంద్రాలు, వాటర్ బాటిల్స్, ప్యాకెట్లను ఆలయం చుట్టూ ఉన్న అన్ని విధుల్లో అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యుత్ అంతరాయం తలెత్తకుండా ట్రాన్స్‌కో అధికారులు, ఎప్పటికప్పుడు పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా జీహెచ్ఎంసీ అధికారులు, రోడ్లు భవనాల శాఖ బారికేడ్లు, ఆలయానికి వచ్చే భక్తులు అస్వస్థకు లోనైతే వైద్య ఆరోగ్య శాఖ శిబిరాలను ఏర్పాటు చేసి సకాలంలో వైద్యం అందించాలన్నారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా, ట్రాఫిక్ పోలీసులు ముందస్తు ప్రణాళికలు రూపొందించుకుని వాహనాల మళ్లింపు చేపట్టాలన్నారు. శాంతి భద్రతల విషయంలో పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉంటుందన్నారు. కల్యాణం జరిగి ఆలయం ముందు, చుట్టు పక్కల ఐ రెజుల్యూషన్ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి వీటిని ఎస్‌ఆర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఉన్న కమాండ్ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానించి ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతుందాన్నారు జూలై 8న ఎదుర్కోళ్లు, 9న కల్యాణం, 10 రథోత్సవం ఉన్న దృష్ట్యా భారీగా పోలీసు బలగాలను అందుబాటులో ఉంచుతామన్నారు. ఏలాంటి సమస్య తలెత్తినా ఆలయం వద్ద ఏర్పాటు చేసే పోలీస్ ఔట్ పోస్ట్ సిబ్బందికి సమాచారం ఇవ్వాలన్నారు. సమావేశంలో ఈవో అంజనీదేవి, ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ రంగారావు, ఏసీపీ వెంకటరమణ, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.


నూతన కార్యవర్గాన్ని అభినందిస్తున్న బాల్‌రాజ్, వెంకట్‌రాంరెడ్డి తదితరులు

టీయూడబ్ల్యూజే కోశాధికారికి అభినందనలు

కుషాయిగూడ, జూన్ 20 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర కోశాధికారిగా కుషాయిగూడకు చెందిన సీనియర్ పాత్రికేయుడు మోతె వెంకట్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయన గతంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా, మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడిగా పనిచేశారు. రెండు రోజులుగా ఖమ్మంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి తృతీయ మహాసభల ముగింపు సందర్భంగా గురువారం నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బాల్‌రాజ్, వెంకట్‌రాంరెడ్డి తదితరులు నూతన కార్యవర్గాన్ని అభినందించారు.

రైల్వే ఉద్యోగి అదృశ్యం


నర్సింగ్

అడ్డగుట్ట, జూన్ 20 (ఆంధ్రజ్యోతి): రైల్వే ఆస్పత్రి నుంచి టిఫిన్ చేద్దామని బయటికి వెళ్లిన వ్యక్తి అదృశ్యమైన ఘటన లాలాగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. ఎర్రగడ్డ సనత్‌నగర్ ప్రాంతానికి చెందిన ఇమ్మడి నర్సింగ్(49) రైల్వే ఉద్యోగి. ఇతనికి మతిస్థిమితం సరిగ్గా లేకపోవడంతో వైద్య పరీక్షల కోసం ఈనెల 15న మెట్టుగూడలోని కేంద్రీయ రైల్వే ఆస్పత్రికి తీసుకొచ్చి అడ్మిట్ చేశారు. అదే రోజు ఉదయం టిఫిన్ చెస్తానని చెప్పి బయటికి వెళ్లిన నర్సింగ్ తిరిగి ఆస్పత్రికి రాలేదు. కుటుంబ సభ్యులు గమనించి బంధువులు, స్నేహితుల ఇండ్లలో వాకబు చేసినా ఆచూకీ లభించలేదు. ఈనెల 20న లాలాగూడ పోలీసులకు కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. కేసు నమోదుచేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

లాలాగూడలో యువతి..


షిరీన్ బేగం

అడ్డగుట్ట, జూన్ 20 (ఆంధ్రజ్యోతి): ఓ యువతి అదృశ్యమైంది. లాలాగూడ పోలీస్‌లు తెలిపిన వివరాల ప్రకారం.. లాలాగూడ నూర్ పాన్‌షాపు సమీపంలో నివసించే మీర్జా మజీద్ కుమార్తె షిరీన్ బేగం(27) సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. ఈ నెల 18న ఇంటి నుంచి డ్యూటీకని వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. 'నేను పెళ్లి చేసుకుంటున్నానని, నా కోసం వెతుకొద్దు' అంటూ తమ్ముడికి మేసేజ్ చేసింది. వెంటనే కుటుంబ సభ్యులు లాలాగూడ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి


మృతిచెందిన అరబిందో కుమార్

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, జూన్ 20 (ఆంధ్రజ్యోతి): రైల్వే స్టేషన్‌లో అపస్మారకస్థితిలో ఉన్న ఓ ప్రయాణికుడిని ఆస్పత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. సికింద్రాబాద్ రైల్వే హెడ్ కానిస్టేబుల్ డేవిడ్ రాజు తెలిపిన వివరాల ప్రకారం... సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లోని గేటు నం.4లో గురువారం అపస్మారకస్థితిలో ఉన్న బిహార్‌కు చెందిన అరబింద్‌కుమార్‌ను సికింద్రాబాద్ రైల్వే పోలీసులు వెంటనే వైద్య నిమత్తం మెట్టుగూడలోని కేంద్రీయ రైల్వే ఆస్పత్రిలో చేర్పించారు. పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ మరణించాడని రైల్వే పోలీసులు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.


విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలను వేస్తున్న కార్పొరేటర్ సామల హేమ


ఆజాద్ చంద్రశేఖర్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలను వేస్తున్న అడ్డగుట్ట కార్పొరేటర్ ప్రసన్నలక్ష్మి


లాల్‌బజార్‌లోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలను వేస్తున్న కంటోన్మెంట్ బోర్డు 7వ వార్డ్ మాజీ సభ్యులు ప్యారసాని శ్యామ్‌కుమార్


తిరుమలగిరి మండల కేంద్రంలోని బోయిన్‌పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలను వేస్తున్న బోయిన్‌పల్లి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్‌రావు, ఉపాధ్యాయులు

ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

సికింద్రాబాద్ జోన్ బృందం, జూన్ 20 (ఆంధ్రజ్యోతి): జాతీయ నులిపురుగుల దినోత్సవం పురస్కరించుకుని గురువారం సికింద్రాబాద్, కంటోన్మెంట్ నియోజకవర్గాల్లో ఒక సంవత్సరం నుంచి 19 ఏళ్ల లోపు వారికి ఆల్బెండజోల్ మాత్రలను ఉచితంగా పంపిణీ చేశారు. ఆయా ప్రాంతాల్లోని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు.

సీతాఫల్‌మండిలో వైదిక విద్యాలయంలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను కార్పొరేటర్ సామల హేమ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్‌పీహెచ్ఓ సక్కుబాయి, మెడికల్ ఆఫీసర్ ప్రత్యూష, స్టాటికల్ ఆఫీసర్ ఆనంద్, మల్లేష్ పాల్గొన్నారు.

- బౌద్ధనగర్‌లో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కార్పొరేటర్ కంది శైలజ ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎలిజిబెత్, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.
- ఆజాద్ చంద్రశేఖర్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అడ్డగుట్ట ప్రభుత్వ ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి సాయి శంకర్, పాఠశాల ప్రిన్సిపల్ పద్మావతి, బీఆర్‌ఎస్ నాయకులు లింగాని శ్రీనివాస్ పాల్గొన్నారు.


చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రలను వేస్తున్న ఐడీహెచ్ కాలనీ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య అధికారి డాక్టర్ ప్రశాంతి


హమల్‌బస్తీ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రలను వేస్తున్న డాక్టర్ మృదుల, ఆరోగ్య సిబ్బంది, ఆశావర్కర్లు